www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 28 ఫిబ్రవరి 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

ప్రజాశక్తి-అమలాపురం

వివిధ కారణాలతో పట్టుబడిన పలు ట్రాన్స్‌పోర్ట్, నాన్ ట్రాన్స్ పోర్ట్ 14 వాహనాలను వచ్చే 11న మధ్యాహ్నం 3 గంటలకు అమలాపురం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు జిల్లా డిటిఒ డి.వి.ప్రతాపరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమలాపురం బస్ డిపో నందు అయినవిల్లి, ఉప్పలగుప్తం, రావులపాలెం, కొత్తపేట ,ముమ్మిడివరం, మలికిపురం పరిధిలోని పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలు వేలం వేయనున్నామని తెలిపారు. ఆసక్తి గల వారు తమ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ గాని ఒరిజినల్ ఆధార్ కార్డుగాని తీసుకుని వేలంలో పాల్గొనవచ్చు అని తెలిపారు. ధరావత్తు సొమ్ము డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవచ్చు అని అన్నారు. వేలంలో వాహనాన్ని దక్కించుకున్న వారు పాడిన మొత్తం 18 శాతం జిఎస్‌టితో కలిపి ఒకే మొత్తంలో నగదు చెల్లించాల్సి ఉంటుంది అని ఆయన అన్నారు.

'ఏడిద-సావరం' రోడ్డు ఛిద్రం

▸ ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామ శివారు సావరం నుంచి మండపేట పట్టణానికి చేరుకునేందుకు ఎంతో సౌకర్యవంతంగా ఉండే సావరం పుంత రోడ్డు గత కొంతకాలంగా అధ్వాన్నస్థితికి చేరుకోవడంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా సావరం ప్రజలు మండపేటకు ఏడిద గ్రామం మీదుగా వెళుతుంటారు. అయితే గ్రామం మధ్య నుంచి ఉన్న ఈ పుంత రోడ్డు నేరుగా మండపేట బైపాస్ రోడ్డు మీదుగా మండపేట పట్టణంలోని సత్యశ్రీ రోడ్డు జంక్షన్‌కు కలుస్తుంది. అక్కడి నుంచి రాజారత్న, కలువపువ్వు సెంటర్, తదితర ప్రాంతాలకు అతిసులువుగా వెళ్లవచ్చు. ఏడిద నుంచి మండపేట చేరుకోవడం కన్నా ఈ పుంత రోడ్డు ఎంతోగానో దగ్గర కావడంతో ప్రజలు ఎక్కువగా ఈ రోడ్డు మార్గాన్నే వినియోగిస్తుంటారు. అయితే సుమారు నాలుగు కిలోమీటర్ల ఉన్న ఈ రోడ్డంతా గోతులమయంగా మారడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇదే గ్రామం నుంచి జెడ్‌పిటిసి, వైస్ ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు అధికార పార్టీలో ఉన్నప్పటికి గత 5 సంవత్సరాలుగా ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడంతో పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ రోడ్డు అభివృద్ధి చేయడంలో భాగంగా రోడ్డును కొంతమేర తవ్వేశారు. అయితే ఎన్నికల అనంతరం తిరిగి పనులు ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. రోడ్డు బాగా పాడైపోవడంతో ధాన్యం తరలింపులోను ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డు అభివఅద్ధికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఏడిద గ్రామం నుంచి సావరం వెళ్లే రోడ్డు రాళ్ళు లేచి పోయి ప్రమాదాలకు నిలయంగా మారడంతో ప్రజలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా సావరం కాలువ వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టి దానికి అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో వాహనదారులకు అవస్థలు తప్పడంలేదు.

రాళ్లు పైకిలేచి ప్రమాదాలకు నిలయంగా ఉన్నరోడ్డు

రోడ్డును అభివృద్ధి చేయాలి

గత 20 సంవత్సరాలుగా ఈ రోడ్డు పాడైపోయి అధ్వానంగా మారడంతో అవస్థలు పడుతున్నాము. మా గ్రామం నుంచి ఏడిద వెళ్లకుండా మండపేట, తాపేశ్వరం గ్రామాలకు వ్యవసాయ పనుల కోసం వెళ్లే వారికి ఈ రోడ్డు ఎంతో అనువుగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు రోడ్డును అభివృద్ధి చేయాలి. -జి.సుబ్బారావు, స్థానికుడు, ఏడిద సావరం

నాబార్డు నిధులతో అభివృద్ధి చేస్తాం: మండల జెఇ

ఈ విషయంపై మండల జెఇ నాగేశ్వరరావును వివరణకోరగా ఈ రోడ్డు అభివృద్ధికి ఎఎంసి వరల్డ్ బ్యాంకు నిధులు రూ.80 లక్షల తో టెండర్లు పిలిచామని కాంట్రాక్టర్లు ముందుకు రాలేదన్నారు. అయితే ప్రస్తుతం దీనిని నాబార్డు నిధులతో అభివృద్ధి చేయనున్నామన్నారు.

మత్స్య సంపద అభివృద్ధికి ప్రాధాన్యత

మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం

అత్యంత పోషక విలువలు కలిగిన మత్స్య సంపద అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయం నందు 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమం కింద చేపల తరలింపు కొరకు వినియోగించే శీతలీకరణ ఇన్సులేటెడ్ వాహనాన్ని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ స్థానిక మండల పరిధిలోని కామనగరువు గ్రామంలో షెడ్యూల్ కులానికి చెందిన చింతా శ్రీనివాస రావు లబ్ధిదారునికి రూ.22,99,252లతో ఇన్సులేటెడ్ వాహనం యూనిట్ మంజూరు అయిందని అన్నారు. ఈ యొక్క వాహనం మంజూరుకు సంబంధించి రూ.12 లక్షలు సబ్సిడీగా ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు వాటాగా రూ.12,99,252 లు చెల్లించడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధి కొరకు ప్రవేశపెడుతున్న పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని కోనసీమ సముద్ర తీర ప్రాంత మత్స్యకారులు లబ్ధి పొంది జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, మత్స్య అభివృద్ధి అధికారి అశ్విని సత్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారునికి వాహనాన్ని అందజేస్తున్న మంత్రి విశ్వరూప్

ఐకెపి ద్వారా నిధులు సక్రమంగా చెల్లించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని ఐకెపి ద్వారా అవసరమైన నిధులు సక్రమంగా చెల్లించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అన్నపూర్ణ సూచించారు. మండలంలోని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాసంశెట్టి లావణ్య ఇటీవల ఖర్చు పెట్టిన నిధులు రూ.లక్ష చెక్కులు ఇవ్వకుండా ఆపివేయడంతో ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు రామచంద్రపురం లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి విఒలు ఇతర అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా చెక్కులు నిలిపివేసిన మండల సమాఖ్య అధ్యక్షురాలు వాసంశెట్టి లావణ్యకు సమావేశానికి హాజరు కావలసిందిగా వర్తమానం పంపినా ఆమె సమావేశానికి డుమ్మా కొట్టారు. అయితే సమావేశానికి ఇవ్వాల్సిన రూ.లక్ష చెక్కులను ఆమె కార్యదర్శి ద్వారా అధికారులకు అందజేశారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలిపై వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయా గ్రామాల విఒలతోను, బిఒలతోనూ చర్చించారు. ఇటీవల రికార్డు సక్రమంగా నిర్వహించడం లేదని, నిధులు దుర్వినియోగం పైన ఫిర్యాదులు అందుతున్నాయని ఈ విషయాలను దష్టిలో ఉంచుకొని ఐకెపిలు పనిచేయాలని డిపిఎం అన్నపూర్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షులు రాయపురెడ్డి సుమలత, కోశాధికారి రాజేశ్వరి, రామచంద్రపురం ఏపిఎం నాగేశ్వరరావు ఆయా గ్రామాల అడ్మినిస్ట్రేటర్లు సమావేశంలో పాల్గొన్నారు.

ఐకెపి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు అధికారి అన్నపూర్ణ

ఆరోపణలు అవాస్తవం : సర్పంచ్ సుధ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన పలువురు దరఖాస్తులు తిరస్కరించానని గ్రామానికి చెందిన కలాబత్తుల చిన్నారి తనపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని ఆత్రేయపురం సర్పంచ్ గడ్డం సుధ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాలాబత్తుల చిన్నారి అనే ఆమె నాకు ఎటువంటి దరఖా స్తులు ఇవ్వలేదని సర్పంచ్ అన్నారు ఏ విధ మైన దరఖాస్తులు నాకు ఇవ్వకుండా గ్రామ ప్రథమ పౌరురాలైన నాపై వ్యక్తిగతంగా చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి అని అన్నారు. చిన్నారి నాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సర్పంచ్ అన్నారు.

రాయవరంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

రాయవరం గ్రామంలో మంగళవారం జరిగిన 4వ రోజు 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. ప్రగతిలేని, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను సిఎం జగన్ నాశనం చేశారని విమర్శించారు. ఈ నెల 28న తాడేపల్లి గూడెంలో బహిరంగ సభకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు పిలుపునిచ్చారన్నారు. ఈ భారీ బహిరంగ సభకు మండపేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న చీకట్ల వెంకటేశ్వరరావు

ఆజాద్ వర్ధంతి సభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో మంగళవారం విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 93 వ వర్ధంతి సభ నిర్వహించారు. సభకు పివైఎల్ జిల్లా కార్యదర్శి వి. భీమా శంకర్ అధ్యక్షత వహించారు. ముందుగా కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ చిత్ర పటానికి పిల్లా వారి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కెవివి. సత్యనారాయణ, జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ , రామకష్ణ మాస్టార్, కుమారీ టీచర్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి వి.చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యూ డెమోక్రసీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా నాయకులు బి.సిద్ధూ, పి వై ఎల్ నాయకులు వి. భీమా శంకర్ మాట్లాడుతూ వందే మాతరం ఉద్యమం జరుగుతున్న కాలం లో ఆజాద్ మాతృదేశ విముక్తి కోసం జలియన్ వాలాబాగ్, చౌరీ చౌర, రౌలత్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని కొనియాడారు. బ్రిటీష్ వారిని దేశం నుంచి తరిమికొట్టాలనే ఉద్యమం లో చివరికి 1931 ఫిబ్రవరి27 న ఆల్ఫ్రెడ్ పార్క్ లో బ్రిటీష్ వాళ్ళు చేతిలో మరణించడం కంటే తనకు తానుగా పిస్టోల్ తో కాల్చుకొని అమరత్వం చెందారని వివరించారు. విద్యార్థులు చదువు కుంటూ చంద్ర శేఖర్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కె. సత్య వేణి, రేవతి, నాగేశ్వరీ, శిరి, రోజా, రామకృష్ణ, కుమారీ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

విద్యుత్ ఛార్జీలు పెరిగాయ్, బియ్యం ధరలు పెరిగాయ్, కూరగాయల ధరలు పెరిగాయ్... అని గగ్గోలెట్టే బదులు బంగారం ధరలు తగ్గాయ్... కొనుక్కోవచ్చుగా..!!!

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

▸ కలెక్టర్ హిమాన్షు శుక్లా

▸ అధికారులు, వేద పండితులకు సత్కారం

ప్రజాశక్తి-అమలాపురం/రామచంద్రపురం

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామనిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు కోనసీమ జిల్లాలోని అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం, ద్రాక్షారామంలోని భీమేశ్వర స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యనిర్వాహక అధికారులు వేద పండితులను మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణో త్సవాలను వైభవంగా దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో వేద పండితులు నిర్వహించారన్నారు ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహక అధికారి పి.తారకేశ్వర రావు, అంతర్వేది దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ వివిఎస్ సత్యనారాయణ, కోనసీమ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ నాగమల్లేశ్వరరావులను ఆయా ఆలయాల వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఆగమన శాస్త్ర ప్రకారం అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపాన్ని శాశ్వత ప్రాతిపదికన నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరారు. రాబోయే రోజుల లో ఆలయాల అభివృద్ధి కొరకు మరింత దృష్టి పెట్టాలని సూచించారు. దేవస్థానాల రిక్రూట్మెంట్లను దాతల సహకారంతో భర్తీ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో అధికారులు వేద పండితుల నేతత్వంలో ఈ ఉత్సవాల వైభవోపేతంగా నిర్వహ ణకు అందరూ కృషి చేయాలన్నారు. వేదమంత్రాలతో ఆధ్యాత్మిక సౌరభాలు ప్రతి ఒక్కరి మదిలోను వెళ్లి విరిసేలా కళ్యాణోత్సవాలను విశేషంగా జరపడానికి కృషి చేసిన వారికి సత్కారాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, వేద పండితులు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల, పండితులతో జిల్లా కలెక్టర్, జెసి

ప్రజల సహకారంతోనే శానిటేషన్ నిర్వహణ

ప్రజాశక్తి-మండపేట

పారిశుధ్య నిర్వహణ మెరుగుకు పట్టణ ప్రజలు సహకరించాలని ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. స్థానిక దిబ్బగరువు ప్రాంతంలో ఉన్న రామచంద్రుడు మెయిన్ కెనాల్ మున్సిపల్ డెడికేటెడ్ చానల్ చెత్తతో పూడిక పోయి మురుగు నీరుకు అడ్డుపడడంతో పూడిక తొలగిపు పనులను మంగళవారం ఆమె మునిసిపల్ కమిషనర్ బి.రాము కలిసి పరిశీలించారు. డ్రయిన్లను శుభ్రం చేసి అక్కడ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తను ప్రొక్లెయిన్‌తో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాము మాట్లాడుతూ ప్రధానంగా దోమలు పెరగడానికి కారణం డ్రెయిన్లల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోవడమేనని పేర్కొన్నారు. ప్రతిరోజు మున్సిపాలిటీ నుంచి వచ్చే పారిశుధ్య కార్మికులకు కొందరు చెత్త ఇవ్వకుండా డ్రయిన్లలో పోయడం వల్ల ఆ చెత్తంతా అడ్డంపడి మురుగునీరు నిల్వ ఉండిపోతుందన్నారు. దీంతో దోమల లార్వా అభివృద్ధి చెంది రోగాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు వార్డుల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు. కచ్చితంగా చెత్తను తడి పొడి గా వేరుచేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ పారిశుధ్య నిర్వహణ తనిఖీ అధికారి లావణ్య ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఈ పనులను చేపట్టారు. సుమారు 6 సచివాలయాల పరిధిలోని డ్రయిన్లు ఇక్కడ మురికి కాల్వలో కలుస్తాయి. దీంతో ఆయా వార్డుల్లో సమస్య తాత్కాలికంగా పరిష్కారమైన భవిష్యత్తులో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ప్రమాదం పొంచి ఉంటుందని పారిశుధ్య కార్మికులు అంటున్నారు. వీరి వెంట కౌన్సిలర్లు చిట్టూరి సతీష్ , మున్సిపల్ డిఇ కె.శ్రీనివాస్, ఎఇ కె. సత్యనారాయణ, శానిటేషన్ సెక్రెటరీలు, మేస్త్రి లు తదితరులు పాల్గొన్నారు.

ఛైర్పర్సన్ రాణి ఆధ్వర్యంలో కాలువ శుభ్రం చేస్తున్న కార్మికులు

టిడి పి, జనసేన కార్యకర్తలు అధైర్యపడొద్దు : జాలెం

ప్రజాశక్తి -మామిడికుదురు

టిడిపి, జనసేన పార్టీ కార్యకర్తలు అధైర్యపడవద్దని పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు అన్నారు. నగరంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ స్థానికేతరుడైన సరిపెళ్ళ రాజేష్‌కు పి.గన్నవరం ఎంఎల్ఎఅభ్యర్థిగా ప్రకటించడం పట్ల టి డి పి, జనసేన పార్టీ కార్యకర్తలు గందరగోళానికి గురికావద్దని అన్నారు. అధినేతలకు మన అభ్యంతరాలు యథేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉందన్నారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయాలకు అధినాయకులైన చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు విలువనిచ్చి, అవసరమైతే ఎంఎల్ఎ అభ్యర్థిత్వంపై పునరాలోచన చేస్తారని ఆయన తెలియజేశారు. కార్యకర్తల మనోభీష్టాని ఒక సరైన పద్ధతిలో రెండు పార్టీల అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యకర్తల్లో నెలకొన్న గందరగోళానికి త్వరలనే మంచి పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను నిబద్ధత కల్గిన టిడిపి కార్యకర్తలు వైసిపి పన్నుతున్న ఉచ్చులో పడకుండా జాగ్రత్త పడాలని సుబ్బారావు సూచించారు. టిడిపి అభ్యర్థిత్వంపై మరోసారి పార్టీ అధిష్టానం కార్యకర్తల అభిప్రాయాల మేరకు పునరాలోచన చేస్తుందనడంలో సందేహాలకు తావులేదన్నారు.

రాజేష్‌కుమార్ అభ్యర్థిత్వంపై ఆగ్రహం

టిడిపి ఇన్‌ఛార్జి హరీష్ కారు ధ్వంసం

ప్రజాశక్తి - అంబాజీపేట

పి గన్నవరం ఉమ్మడి అభ్యర్థిగా సరిపెల్ల రాజేష్ కుమార్ (మహాసేన) అభ్యర్థిత్వంపై టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన, టిడిపి సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం జోన్ 2 ఇన్‌ఛార్జి సుజయ్ కష్ణ రంగారావు, జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, నియోజకవర్గ ఇన్‌చార్జి గంటి హరీష్ మాథూర్ ల ఆధ్వర్యంలో అంబాజీపేట కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం లో జరిగింది. టిడిపి, జనసేన పార్టీల నాయకులు కొందరు రాజేష్ కుమార్ కు టిక్కెట్ కేటాయింపు విషయమై ఆగ్రహించి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ హరీష్ మాథుర్ ని ముట్టడించి రాజేష్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అంతే కాకుండా ఆయన కారును ధ్వంసం చేశారు.ఈ నెల 29 న రాజేష్ తొలిసారిగా నియోజకవర్గంలో అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని నియోజకవర్గంలో పర్యటిస్తారు.

సమావేశంలో వ్యతిరేకిస్తున్న టిడిపి, జనసేన పార్టీ నాయకులు, (ఇన్‌సెట్‌లో) ధ్వంసమైన హరీష్ కారు

సంక్షేమ సారథులు... వాలంటీర్లు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందించే సంక్షేమ సారథులు వాలంటీర్లు అని సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి పేర్కొన్నారు. ప్రభుత్వం వాలంటీర్లకు ప్రకటించిన సేవా మిత్ర పురస్కారాలను మంగళవారం విలసవిల్లిలో అందజేశారు. గ్రామంలో పనిచేస్తున్న19 మంది వాలంటీర్లను వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఊర్మిళదేవి, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఇఒపిఆర్‌డి కెఎస్.గౌరీ కుమారి దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. వారికి పతకాలు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఊర్మిళ దేవి మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నేరుగా వారి ఇంటి వద్దకే తీసుకువెళ్లి అందించే వాలంటీర్ల సేవలు మరువలేనివన్నారు .గ్రామ సచివాలయంలో పనిచేస్తూ బదిలీపై బండారులంక వెళ్లిన డి.లావణ్య, డిప్యూటేషన్ పై కాకినాడ జిజిహెచ్‌కు వెళ్లిన అపర్ణలను కూడా ఈ సందర్భంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కోలా ఏసు, బళ్ల నాగ సతీష్, పుత్సల ఏసు, బీర నరసింహమూర్తి, దాసరి శర్మ, పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజీ, విఆర్ఒ, అహ్మదాలీషా తదితరులు పాల్గొన్నారు.

విలసవిల్లిలో వాలంటీర్లను సత్కరించిన సర్పంచ్ ఊర్మిళాదేవి, అధికారులు

'తాడేపల్లిగూడెం' సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడిగా నిర్వహిస్తున్న తాడేపల్లిగూడెం బహిరంగ సభకు రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి మంగళ వారం పిలుపునిచ్చింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తల అత్యవసర సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా దాట్ల సుబ్బరాజుని చంద్రబాబు, పవన్ లు అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సమావేశం ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ జనసేన పార్టీలో కష్టపడి పనిచేస్తున్న బాలకష్ణకు సముచిత స్థానం కల్పించాలని కోరింది. బుధవారం తాడేపల్లిగూడెంలో జరిగే ఉమ్మడి రా కదలిరా బహిరంగ సభను అధిక సంఖ్యలో తరలి వచ్చివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయం నుండి బస్సులు, కార్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, నగర టిడిపి అధ్యక్షుడు దొమ్మేటి రమణ కుమార్, చిక్కాల అంజిబాబు పిల్లి నాగరాజు, గీసాల చంద్రరావు, బొంతు నాగరాజు, పళ్ళ రాజబాబు, కాశి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ఆకు కూరలు, పండ్లు వేషధారణలో విద్యార్థులు

శ్రీ చైతన్యలో స్కూల్లో వెజిటబుల్స్ యాక్టవిటీ

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ఆకు కూరలు, పండ్లు గుర్తింపు వాటి ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా వెజిటబుల్స్ ఆక్టివిటీ నిర్వహించామని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఆకు కూరలు, పండ్లు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులకు చిన్నతనం నుంచి ఆకు కూరలు, పండ్లు ఉపయోగాలను తెలియజేయడానికి ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని రీజనల్ ఇంఛార్జి నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇంఛార్జి ప్రసన్న, ప్రైమరీ ఇంఛార్జి ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్షలో కిట్లు పంపిణీ చేస్తున్న వెంకటాయపాలెం సర్పంచ్ సతీష్ కుమారి

ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పేదలకు మెరుగైన వైద్య సేవలు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో సాధ్యమైందని వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి అన్నారు. ఇక్కడ గల హైస్కూల్లో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం లో ఆమె పాల్గొని ప్రసంగించారు.

ఇక్కడ ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరంలో 208 మందికి వైద్య పరీక్షలు, 54 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారని సర్పంచ్ వివరించారు. సంక్షేమ పథకాలతో పాటు వైద్య సేవలు కూడా ఇంటికి అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్‌వి.రామచంద్రమూర్తి, ఇఒపిఆర్‌డి సలట్ రాజు, ఎంపిటిసి కనితి ఈశ్వరి, ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, వాలంటీర్స్,గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఆటోలో నిబంధనలకు విరుద్ధంగా నాటుసారాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, ఆటోతో పాటు, 60 లీటర్ల సారాను ఎస్ఇబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో ఎస్ఇబి అధికారులు గౌరంపేట వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఆటోలో తరలిస్తున్న సారాతోపాటు, వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఇబి సిఐ ఎల్.చిరంజీవి తెలిపారు. అలాగే కిర్లంపూడి ప్రత్తిపాడు మండలాల్లో కేసులు నమోదయి తప్పించుకు తిరుగుతున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ ఎం.ఆశాలత, సిబ్బంది వెంకన్నదొర, కృష్ణార్జున, దొరబాబు, రాంబాబు, వీరభద్రరావు, రాజు, భాస్కరరావు, సలాం పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామానికి చెందిన రావిపాటి వెంకటేష్(29) మంగళవారం మృతి చెందాడు. వెంకటేష్ రాజమహేంద్రవరంలోని ఆపోలో ఫార్మసీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 26న విధులను ముగించుకుని రాత్రి 9.30 ప్రాంతంలో ఇంటికి బయలుదేరాడు. ధవళేశ్వరం గ్రామానికి చేరుకునే సరికి ఎదురు వస్తున్న బైకు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

గణితంపై పట్టు అవసరం : డిఎస్ఇఒ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రాథమిక స్థాయి నుంచే గణితంపై పట్టు సాధించాలని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం కాతేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించి సూచనలు చేశారు. స్వయంగా విద్యార్థులకు బోర్డ్‌పై లెక్కలు బోధించారు. మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న రాగి జావను పరిశీలించారు. ఉపాధ్యాయులు దీక్ష యాప్‌లో మాడ్యూల్స్ పూర్తి చేశారా? ఫార్మేటివ్ -3 పరీక్షల మార్కులు ఆన్‌లైన్ చేశారా తదితర అంశాలపై ఆరా తీశారు. ఫార్మేటివ్-4 పరీక్షలు పూర్తి అయ్యాయి కనుక తరగతిలో టాపర్స్ జవాబు పత్రాలు అందించి, వారితో కలిసి సెల్ఫీ తీసుకోవాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయిని షరీనా ఉన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తణుకు చెందిన లయన్స్ క్లబ్ మైత్రి ఆధ్వర్యంలో కె.సావరం పంచాయతీ సర్పంచ్ నార్ని రామకృష్ణ ఆధ్వర్యంలో సూర్యారావుపాలెంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ రామకృష్ణ తన తండ్రి నానాజీ జ్ఞాపకార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సొసైటీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని సర్పంచ్ మెండే లలితకుమారి ప్రారంభించారు. 40 మందికి కళ్లజోళ్లు అందించామన్నారు. మరో 21 మందికి కంటి ఆపరేషన్లు చేయించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రి లయన్స్ క్లబ్ తణుకు అధ్యక్షులు గమిని గోపాలకృష్ణ, అక్కాబత్తుల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ యండపల్లి శేఖర్‌బాబు అన్నారు. మండలంలోని సగ్గొండ, గోపవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ యండపల్లి శేఖర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. హుకుంపేట పిహెచ్‌సి వైద్యులు దుర్గాభవాని, గాయత్రి 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్‌బాబు మాట్లాడారు. జగనన్న వైద్య సురక్ష కార్యక్రమం నిరుపేదలకు వరమన్నారు. కార్యక్రమంలో వైసిపి మహిళ మండలి అధ్యక్షులు యండపల్లి కవిత, పంచాయతీ కార్యదర్శి అనురాధ, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

అబాకస్‌లో గోకవరం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- గోకవరం

ఇటీవల రాజమహేంద్రవరం జూబ్లీ మెమోరియల్ స్కూల్లో నిర్వహించిన అబాకస్ జిల్లా స్థాయి పరీక్షల్లో గోకవరం, తంటికొండ గ్రామాల్లో ఎస్ఎంఆర్, విద్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని ఎస్ఎంఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎస్ఆర్.దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు టి.విజయ రాజ్‌కుమార్, ఆకుల పూజిత, నేమాల ప్రవల్లిక, కాసు మళ్ల మనోజిక, గండిపూడి రాజీలను పాఠశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్ విద్యార్థులను అభినందించారు.

నేటి నుంచి రైల్వే గేటు మూసివేత

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే గేటును ట్రాక్ మరమ్మతులలో భాగంగా నేటి నుం చి మార్చి 6 వరకూ మూసి వేస్తున్నట్లు రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు. ఈ మేరకు రైల్వే గేటు మార్గంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్‌ను మళ్లించాలని ఇప్పటికే తహశీల్దార్, సిఐలకు తెలియచేసినట్లు తెలిపారు.

29న పెద్దాపురం కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం: పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సమా వేశంలో ఎజెండాలోని 19 అంశాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. పాలకవర్గం సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలన్నారు.

'ఎమినిటీస్'లో తూనికలు, కొలతల రిజిస్ట్రేషన్

జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా వ్యాప్తంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వర్తకులు చిన్న వ్యాపారులు వినియోగిస్తున్న తూనికలు, కొలతల పరికరాలను గ్రామ సచివాలయ, ఇంజినీరింగ్ సహాయకులు వార్డు ఎమినిటీస్ ఆన్లైన్ యాప్‌లో రిజిస్ట్రేషన్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు సచివాల ఇంజినీరింగ్ సహాయకులు వార్డు ఇమ్యూనిటీస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తూనికలు కొలతలు పరికరాల రిజిస్ట్రేషన్లు, అమూల్ సంస్థ సహకారంతో చేపట్టనున్న జగనన్న పాల వెల్లువ ప్రారంభోత్సవ కార్యక్రమాల సన్నద్ధత, సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ కార్యక్రమాల్లో భాగంగా పరిశ్రమలపై సర్వే యాప్ లో నమోదు అంశా లపై జిల్లా జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ తూనికలు, కొలతలు శాఖలో ఉద్యోగుల సంఖ్య తగ్గిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గ్రామ వార్డు సచివాలయాలకు అప్పగించడం జరిగిందని ఆ మేరకు యాప్ లో తూనికలు కొలతలు వినియోగిస్తున్న పరికరాల రిజిస్ట్రేషన్లు నిర్దేశిత యాప్ లో నిర్వహించాలని గ్రామ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు వార్డు ఎమినిటీస్లను ఆదేశించారు. ఇది చాలా సులభమైన ప్రక్రియని నాలుగైదు రోజులలో సర్వే చేసి పూర్తిగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ సహకారంతో మార్చి నెలలో పాల సేకరణ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని ముందస్తుగా ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు ఏర్పాటు భవనాలలో విద్యుత్తు మౌలిక సదుపాయాలు పరికరాలు అమర్చడం వంటి పనులను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఎంపిడిఒలు వారి పరిధిలో ఉన్న గ్రామాలలో గుర్తించిన బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు భవనాలు సన్నద్ధతపై కీలక భూమిక పోషించి సిద్ధం చేయాలని ఆదేశించారు. భవనాలకు ఫ్లోరింగు విద్యుత్ కనెక్షన్ ఇప్పించడం పరికరాలు అమరిక మౌలిక సదుపాయాల కల్పన లో ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పాల సేకరణకై గుర్తించిన గ్రామాల్లో మహిళా లబ్ధిదారులు చేయూత లబ్ధిదారులతో గ్రామాల వారిగా పాలవెల్లువ కార్యక్రమ అవగాహన సదస్సుల పై ముందుగా ఎంపిడిఒలు షెడ్యూల్ నిర్ణయించి ఆ ప్రకారం గ్రామసభల ద్వారా పాల సేకరణ పై అవగాహన పెంపొందిం చాలన్నారు. మార్చి 5వ తేదీ నాటికి బల్క్ మిల్క్ కలెక్షన్స్ సెంటర్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రై జెస్ ఆధ్వర్యంలో రూపొందించిన మొబైల్ యాప్ లో జిల్లావ్యాప్తంగా ఉన్న పరిశ్రమల పై సర్వే చేసి రిజిస్ట్రేషన్ చేయాలని గ్రామ ఇంజినీర్ల సహాయకులను, వార్డ్ ఎమినిటీస్ లను ఆదేశించారు జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా ఈ యొక్క పరిశ్రమల రిజిస్ట్రేషన్ సులభతరంగా చేయ వచ్చునని ఆమె సూచించారు పరిశ్రమ శాఖ వారు రూపొందించిన ప్రశ్నావళిలో ఆరు అంశాలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. వాటిపై అవగాహన పెంచుకొని సర్వే చేస్తూ నిర్దేశిత కాలవ్యవధిలో మార్చి ఒకటి నుండి 20 నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఒక రూ.కోటి విలువగల కలిగిన పరిశ్రమలను సూక్ష్మస్థాయి పరిశ్రమ గాను, ఒక రూ.కోటి నుంచి రూ.పది కోట్ల వరకు విలువ గల పరిశ్రమలను చిన్న తరహా పరిశ్రమలు గాను, రూ.10 కోట్ల నుంచి రూ. 50 కోట్ల వరకు విలువ గల పరిశ్రమలను మధ్య తరహా పరిశ్రమలు గాను యాప్ లో నమోదు చేయాలని ఆమె స్పష్టం చేశారు. గతంలో సమగ్ర పరిశ్రమల సర్వే నిర్వహించినప్పటికీ పూర్తి వివరాలు నమోదు కానందున ప్రస్తుతం నూతన యాప్ను రూపొం దించి సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు తద్వారా పరిశ్రమల సంఖ్య పై పూర్తి స్పష్టత రానున్నదన్నారు. సర్వీస్ సెక్టారు పరిశ్రమల ద్వారా వస్తువుల తయారీ సెక్టార్ వివరాలను విడివిడిగా సేకరించాలని సూచిం చారు సంచార వ్యాపారులు కాకుండా మిగిలిన అన్ని రంగాల వ్యాపారాల వివరాలను ఈ యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుం దన్నారు. సమగ్ర పరిశ్రమల సర్వే సంబంధించి స్టాండర్డ్ ఆపరేషన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ అవగాహన పెంపొందించారు. సర్వే యాప్‌లో నమోదు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే నివత్తి చేసుకునేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వారిని సంప్రదించాలని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా తూనికలు కొలతలు శాఖ సహాయ కంట్రోలర్ రాజేష్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పికెపి.ప్రసాద్ సహాయ సంచాల కులు శివరాం ప్రసాద్, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్

చెక్‌పోస్టులతో మద్యం రవాణాకు అడ్డుకట్ట

అడిషనల్ ఎస్‌పి ఖాదర్ బాషా

ప్రజాశక్తి-ఆలమూరు

జిల్లాలో మద్యం రవాణా అరికట్టేందుకు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్‌కె.ఖాధర్ భాషా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఈబీ కార్యాలయానికి విచ్చేసిన ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్రపాలితమైన యానాం నుంచి ఎక్కువగా అక్రమ మద్యం రవాణా జరుగుతుందని నిర్ధారించుకుని ఆమేరకు నివారణ చర్యలు తీసుకున్నామన్నారు. ముందుగా ఎదుర్లంక వద్ద ఎస్ఇబి, పోలీసు, కమర్షియల్ ట్యాక్స్, అటవీశాఖ అధికారులతో కూడిన బందంతో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు వద్ద రోజుకు మూడు షిఫ్టులుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే యానాం-ఆలమూరు ముఖ్యంగా ఏటిగట్టు రోడ్డులో అక్రమంగా మద్యం రవాణా జరుగుతుందని గుర్తించామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే కాకినాడ జిల్లాకు చెందిన ఎస్ఇబి శాఖ అరటికాయల లంక, సుంకరపాలెంలో ఎస్ఇబి చెక్‌పోస్టులను ఏర్పాటు చేయగా, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్ఇబి శాఖ బ్రహ్మపురి, బాలాంత్రంలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఎస్ఇబి అధికారుల బందం ప్రత్యేక మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేసి అనునిత్యం వివిధ రహదారుల్లో అక్రమ మద్యం రవాణా జరగకుండా తనిఖీలను చేపడుతున్నామన్నారు. సారా తయారీదారులపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. మూడు మద్యం కేసులు మించితే సాంఘిక జిల్లా బహిష్కరణ, ఐదు మద్యం కేసులు నమోదైతే పీడీ యాక్టును సమర్థవంతంగా అమలు చేయడంతో అక్రమ మద్యం కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు.

మద్యం ధ్వంసం

జిల్లా అడిషనల్ ఎస్పి ఎస్‌కె.ఖాదర్‌బాషా సమక్షంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ మద్యాన్ని స్థానిక ఎస్ఇబి కార్యాలయంలో ధ్వంసం చేశారు. గత ఆరు నెలల కాలంలో 47 కేసుల్లో పట్టుబడ్డ 583.9 లీటర్ల సారాను పారబోశారు. అలాగే ప్రభుత్వానికి ఎటువంటి సుంకం చెల్లించని 477 బాటిళ్లు, డీపీఎల్ కేసులకు సంబంధించి ఆరు కేసులలో 101 బాటిళ్లను ధ్వసం చేశారు. అలాగే పట్టుబడిన ఏడు వాహనాల వేలం ద్వారా రూ.1,16,500 ఆదాయం సమకూరిందన్నారు. ఎవరైనా అక్రమ మద్యం రవాణా చేసినా, తయారీ చేసినా సత్వరమే సమీప పోలీసులకు కాని ఎస్ఇబి అధికారులకు కాని ఫిర్యాదు చేసి ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఎస్ జి.అమర్‌బాబా, ఎస్ఇబి సిఐ ఎఎం .ఖాధిర్ పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న మద్యం ధ్వంసం చేస్తున్న ఎస్ఇబి

కనీస సౌకర్యాలైనా మెరుగుపర్చాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ప్రజల పై పన్నుల భారం వేస్తూ, కనీస మౌలిక సౌకర్యాలు మెరుగుపరచక పోవడం దారుణం అని ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యుడు అడబాల సతీష్ కుమార్ కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ హాలు నందు మంగళవారం చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగినది.తొలుత 16 అంశాలతో కూడిన అజెండాను, 2 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను ప్రవేశ పెట్టి చర్చించారు. ఈ సమావేశంలో ప్రతిపక్షానికి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ అడబాల సతీష్ కుమార్ మాట్లాడుతూ వార్డుల్లో భారీగా పన్నులు వసూళ్లు చేస్తూ కనీస మౌలిక సౌకర్యా లైన పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో దోమలు పెరిగి,వ్యాధుల ప్రబలుతున్నాయని కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం, వీధి లైట్లు వెలగకపోవడం కౌన్సిల్ లో నిలదీశారు. దీనిపై చైర్మన్ ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ తక్షణమే అన్ని వార్డులలోను దోమల నివారణకు పాగింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని శానిటరీ పర్యవేక్షకుడు సత్యనారాయణ రాజును ఆదేశించారు. అలాగే వార్డుల్లో చెత్త సేకరణ ఎప్పటికప్పుడు సేకరించి తొలగించాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలోని శానిటేషన్ కార్యదర్శులు విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. అలాగే 8మరియు 9 వార్డుల్లో మట్టి రోడ్లకు గ్రావెల్ కేటాయించకపోవడంతో ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారని సమావేశం దష్టికి తీసుకువచ్చారు.

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సమస్యల పరిష్కారానికి కృషి

దీనిపై చైర్మన్ ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ వార్డులలో సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దీనికి కౌన్సిల్ సభ్యులు సహకరించాలని కోరారు. అనంతరం 1వ పద్దు నుంచి రూ.13 లక్షల 02 వేల 204, 2వ పద్దు నుంచి రూ.8 లక్షల 02 వేల 419 వ్యయాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ సమావేశంలో కమిషనర్ జి.వెంకట రామి రెడ్డి, మేనేజర్ నూకరాజు వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

మాదిగ సామాజిక వర్గం టిడిపికి పూర్తిస్థాయిలో పనిచేసేలా సముచిత స్థానం కల్పిస్తామన్న నిర్దిష్ట హామీ ఇవ్వాలని జిల్లా ఎస్‌సి సెల్ సమావేశం కోరింది. మాచవరం వెంకటరాజు ఆయిల్ మిల్లు వద్ద జిల్లా ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి చుట్టుగుల్ల కిషోర్ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లా ఎస్‌సి రిజర్వుడు స్థానాల్లో2023 లో మీకోసం పాదయాత్ర లో కడియం దగ్గర ఒక ఎంఎల్ఎ సీటు కేటాయిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని రాష్ట్ర హెచ్ ఆర్ సభ్యులు నేదునూరి వీర్రాజు గుర్తు చేశారు. జిల్లాలో మూడు ఎంఎల్ఎలు, ఎంఎల్ సి, ఎంపి, కమిషన్ చైర్మన్ మొత్తం ఆరు పదవులు మాల సామాజిక వర్గానికి కేటాయించి రాష్ట్ర డైరెక్టర్ కూడా మా దగ్గరకు ఇవ్వలేదన్నారు. ఎ,బి,సి, డి వర్గీకరణ చేస్తారనే కతజ్ఞతతో వెన్నంటి ఉన్నామని రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 15 నుంచి 20 వేల మంది మాదిగ సామాజిక వర్గ ఓట్లు ఉన్నాయని మాదిగల పట్ల ఎందుకు అశ్రద్ధ చూపుతున్నారని నేదునూరి వెంకటరమణ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు సవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్‌సి సెల్ ప్రధానకార్యదర్శి పెదపూడి రాము, పెదపూడి ఎంపిటిసి సభ్యులు మంద రాజేష్, నేదునూరి పెద్దిరాజు, గంగలకుర్రు అగ్రహారం గ్రామశాఖ అద్యక్షుడు మంద నాగరాజు, గంగలకుర్రు అగ్రహారం బూత్ కమిటీ కన్వీనర్ తొత్తం మూడి గోవింద్, యార్లగడ్డ వెంకట్రావు, పుల్లేటికుర్రు భూత్ కమిటీ కన్వీనర్ నేదునూరి బాబులు, ఉందుర్తి రాజేష్, చోడే విజయ్ చాపల సుబ్రహ్మణ్యం తదితుర్లు పాల్గొన్నారు.

అంబాజీపేటలో మాదిగ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పవన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాశక్తి-ఆలమూరు

జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనలో కొత్తపేట నియోజకవర్గం జనసేన అభ్యర్థిగా బండారు శ్రీనివాస్ కు సీటు కేటాయించలేదని భావోద్వేగంతో స్థానిక మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు ధ్వంసం చేశామని, తమకు మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అంటే అమితమైన అభిమానమని జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం రెండు రోజుల క్రితం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సంఘటన దురదష్టకరమని ఈ సంఘటనతో ఎవరికి ప్రమేయం లేదని జనసేన నాయకులు చల్లా బాబీ, గుత్తుల నాగేశ్వరరావు అన్నారు. తాము చేసిన తప్పును సరిదిద్దుకోవడంలో భాగంగా అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి వారు క్షీరాభిషేకం చేశారు. పార్టీ అధినేత పవన్ ఆదేశాలు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సూచనలతో నడవడానికి సిద్ధంగా ఉన్నామని వారితో పాటుగా జనసేన ముఖ్య నాయకులు సంగీత సుభాష్, తాళ్ల డేవిడ్, తోట వెంకటేశ్వర్లు, గంటా స్వయంప్రకాష్, మాకినీడి బాబీ, యేపూరి గణేష్, తదితరులు అన్నారు.

ఆలమూరులో పవన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జనసేన పార్టీ శ్రేణులు

అన్నదానానికి కూరగాయల విరాళం

ప్రజాశక్తి-ఆలమూరు

చింతలూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి అయిదు రోజులు బ్రహ్మోత్సవాలకు విచ్చేసే సుమారు 15 వేల మంది యాత్రికులకు అన్న సమారాధన చేయనున్నారు. దీనిలో భాగంగా ఉపయోగించే సుమారు రూ.70 వేలు విలువగల వివిధ రకాల కూరగాయలను మడికి అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్లో మంగళవారం గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు కుటుంబం కొనుగోలు చేసింది. వీటిని బ్రహ్మోత్సవాలకు విరాళంగా అందించారు. దీంతో దాతలను పలువురు అభినందించారు.

మడిలో కూరగాయలు కొనుగోలు చేస్తున్న సర్పంచ్ రాంబాబు

దస్తావేజు పోయినది

తూ॥గో॥జిల్లా, సీతానగరం మండలం, పురుషోత్తపట్నం శివారు, రామచంద్రపురం వాస్తవ్యురాలు అయిన ఉండవల్లి ప్రభాకరరావు, భార్య ఉండవల్లి పద్మావతి తెలియజేసుకొనునది, నాకు పోలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో **211/1990** నంబరుతో రిజిస్టర్ ద్వారా పొందిన ఆస్తి కలదు. ఈ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు తీసుకొని సీతానగరం వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఈ ఒరిజినల్ దస్తావేజులు దొరికినవారు క్రింద తెలియబర్చిన అడ్రసుకు సమాచారం ఇప్పించండి.

ఉండవల్లి ప్రభావతి
భర్త: ప్రభాకరరావు, డో.నెం. 4/17
గణేష్ దేవాలయం వీధి, రామచంద్రపురం
పురుషోత్తపట్నం శివారు, సీతానగరం మండలం,
తూ॥గో॥జిల్లా, సెల్: 9553206749

సర్టిఫికెట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, పొట్టిలంక గ్రామానికి చెందిన కోరశిఖ తేజ, తండ్రి: శ్రీనివాస్ అను నేను మార్చి 2015వ సంవత్సరంలో 10వ తరగతి పాసైయున్నాను. సదరు ఉత్తీర్ణత సాధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ **PC/09/08116/0099688/8** నెంబర్ గల సర్టిఫికెట్ పొందియున్నాను. పొట్టిలంక నుండి జిరాక్స్ నిమిత్తం వీరవరం వెళ్లి తిరిగి వచ్చుచుండగా మార్గ మధ్యలో 10 తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. దొరికినవారు క్రింది చిరునామాను సంప్రదించాలని కోరుతున్నాను.

కోరశిఖ తేజ
తండ్రి: శ్రీనివాస్, డోర్ నెం. 1-232
పొట్టిలంక, కడియం మండలం
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 90593 74088

IN THE COURT OF HONOURABLE VII ADDL. JUNIOR CIVIL JUDGE AT RAJAMAHENDRAVARAM
O.S NO: 317 /2023

Between:
State Bank of India, RASMEC & SARC, Rajahmundry Rep. by its Manager. ....*Plaintiff*
VS
Durgam Venkateswarlu. ...*Defendant*

SUMMONS

To:
Durgam Venkateswarlu, S/o. Subbaiah, D.No: 73-21-19/4, Baba Nagar, Near Narayanapuram, Rajahmundry - 533101.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs 2,75,705/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted to **13-03-2024** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017

IN THE COURT OF HONOURABLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT RAJAMAHENDRAVARAM
OS NO: 255/ 2023

Between:
State Bank of India, RASMECCC & SARC, Danavaipeta, Rajahmundry, Rep. by. its manager. ...*Plaintiff*
VS
Boggu Sunil Kumar Reddy ...*Defendant*

SUMMONS

To:
Boggu Sunil Kumar Reddy, S/o. Krishna Reddy, Flat NO: 102, G.K. Royal Apartments, D.NO: 84-2-1/1, Padmavathi Nagar, RAJAHMUNDRY.

Please take notice that the above plaintiff filed a suit against you for recovery of the amount **Rs 2,78,722/-** with subsequent interest and other reliefs. The above suit stand is posted to **12-03-2024** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017

సర్టిఫికెట్స్ పడిపోయినవి

ది. 27-02-2024న వాసంశెట్టి ఉపేంద్ర, తండ్రి: శ్రీరామచంద్రమూర్తి, కాట్రేనికోన మండలం, లక్ష్మీవాడ గ్రామపంచాయతీకి చెందిన నేను 2004లో 10వ తరగతి, 2006లో ఇంటర్మీడియట్ ఎంపిసి పూర్తిచేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము బైక్‌పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్‌ల ఒరిజినల సర్టిఫికెట్స్ పడిపోయినవి. వెంటనే మార్కుల లిస్టులు కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్టులు ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: **వాసంశెట్టి ఉపేంద్ర**
తండ్రి: శ్రీరామచంద్రమూర్తి
కాట్రేనికోన మండలం, లక్ష్మీవాడ గ్రామపంచాయతి
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 99899 75003

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం.67/2018, ఓ.యస్.నెం.340/2010

డిహెచ్ఆర్ : కొండేపాటి జలాచంద్రరావు, తండ్రి : రామచంద్రరావు, వ.53 సం. హిందూ, పురుషుడు, వ్యవసాయం, కలవలపల్లి, చాగల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా. కె.యస్.సి.జె.సి.

వెర్సస్

1) శ్రీ చక్కా రాజు (డైడ్)
2) శ్రీమతి చక్కా ఆదిలక్ష్మి భర్త : పోలారావు, వ.61, హిందూ, స్త్రీ, గృహిణి, నిడదవోలు టు సింగవరం రోడ్డు, నిడదవోలు, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా. ఎన్.డి.డి.జె.సి.జె.సి.
3) శ్రీమతి చక్కా కుసుమకుమారి, భర్త: లేటు. చక్కా రాజు, వ.38లు, హిందూ, స్త్రీ, గృహిణి, ప్రస్తుతం : యన్.టి.ఆర్. కాలనీ, హౌస్ ఆఫ్, సంగడ సూర్యకాంతం, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా.
4) చక్కా శ్రీనివాస రావు, తండ్రి: లేటు. రాజు, వ.21లు, హిందూ, పురుషుడు, విద్యార్థి, ప్రస్తుతం: యన్.టి.ఆర్. కాలనీ, హౌస్ ఆఫ్, సంగడ సూర్యకాంతం, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా,

వేలం ప్రకటన

ఈ నెంబరు డిక్రీ బాకీకి గాను యీ నెంబరు ఇ.పి. షెడ్యూలు ఇస్తిహారు దాఖలా జెడిఆర్స్ స్థిరాస్థిని ది.25-3-2024వ తేదీ ఉదయం గం. 10-30ల నుండి పై కోర్టు వారి ఎదుట వేలం వేయుదురు. గాన కావలసిన వారు పాడుకొనవచ్చును. మిగతా వివరములకై పై కోర్టు నాజరు గారి వద్ద గాని, లేక డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్ గారి వద్ద తెలుసుకొనవలెను.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం : తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన నిడదవోలు మున్సిపాల్టీ పరిధిలోని నిడదవోలు పట్టణంలోని జెడిఆర్స్ తాలూకు సంపూర్ణ హక్కుభుక్తములలో గల ఆర్.యస్.నెం.167/1రు 13వ వార్డులో పాత డోర్ నెం. 13-15-15, కొత్త వార్డు నెం. 13-14-2/41 ఇంటికి దగ్గరలో గల 150 చ.గ.లు స్థలమునకు **హద్దులు : తూర్పు :** అ 37-6 లు రోడ్డు **దక్షిణం :** అ 35-6 వరదా కృష్ణవేణి గారి తాలూకు స్థలం **పడమర :** అ 37-6లు చక్కా ఆదిలక్ష్మి, **ఉత్తరం :** అ 37-6లు యెరుబూడి సోమేశ్వరరావు గారి స్థలం. యీ హద్దుల మధ్య చ.గ.150లు స్థలం.

డి.హెచ్.ఆర్.విలువ	:	రూ.2,00,000/-లు
అమీనా విలువ	:	రూ.22,50,000/- లు
యస్.ఆర్.ఒ. విలువ	:	రూ.6,00,000/-లు
జెడిఆర్స్ విలువ	:	నిల్

ఇట్లు
సం/-మేడూరి వి.యస్.కె.శ్రీనివాస్, న్యాయవాది
డోర్ నెం.10-7-1, గౌతమీనగర్, కొవ్వూరు, కొవ్వూరు మండలం,
ప॥గో॥జిల్లా (ప్రస్తుతం తూ॥గో॥జిల్లా), సెల్ నెం.9705197335

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 594/2023 in
O.P. No. 42/1973

Between:
Jammi Venkata Krishna Rao ...*Petitioner*
AND
J.V.H.Dikshitulu & Others ..*Respondents*

R-1: Jammi Venkata Hanuma Dikshithulu, S/o. Chikka Rao, Hindu, aged 88 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District.

R-2: Jammi Koneti Rao, S/o. Chikka Rao, Hindu, aged 89 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District.

R-3: Jammi Srinivasa Rao, S/o. Chikka Rao, Hindu, aged 89 years, D.No. 12-7-17, Vyparapuntha, Peddapuram, Kakinada District.
...*1, 2, 3 Respondents*

పై నెంబరు పిటిషన్‌లో 1, 2, 3 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎం.జగన్నాథ దాస్**
27-3-2024 అడ్వకేట్, రాజమండ్రి

నోటీసు
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 178/2021

Between:
సత్తి సూరారెడ్డి, తండ్రి: సత్తి పనసారెడ్డి, హిందువు, వయస్సు 51 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 19-56/64, శ్రీనగర్, మండపేట, తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు JCJ. -వాది
మరియు
నాగిడి కామేశ్వరమ్మ (died) మరియు ఇతరులు -ప్రతివాదులు

1. నాగిడి కామేశ్వరమ్మ, భర్త: లేటు కామేశ్వరరావు, వయస్సు 70 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ (died)
2. పెమ్మాడ సత్యవేణి, భర్త: సత్యనారాయణ, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.
3. నాగిడి సత్యనారాయణ, తండ్రి: లేటు కామేశ్వరరావు, వయస్సు 48 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.
4. సరిపల్లి సత్య, భర్త: కృష్ణ, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 46 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.
5. ధర్మాడి శ్రీలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.
6. పినపోతు శ్రీదేవి, భర్త: పల్లపురాజు, (తండ్రి: లేటు నాగిడి కామేశ్వరరావు), వయస్సు 52 సం॥లు, ఇంటి పని, డోర్ నెం. 78-16-1/1, రామాలయం సెంటర్, శ్యామల నగర్, కీర్తి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ దగ్గర, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం Prl. JCJ.

పై నెంబరు దావా గ్రంధములో వాది మీలో 6వ ప్రతివాది మరియు 1 టు 5 ప్రతివాదుల పైన ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో రూ. 5,16,000/-లకు దావా దాఖలు చేసినందున మరియు వాది, 6వ రెస్పాండెంట్/ ప్రతివాది మరియు 1 టు 5 రెస్పాండెంట్స్/ ప్రతివాదుల పైన I.A. No. 297/2021 రులో మీ యొక్క ఆస్తిని తోడజప్తు చేయమని పిటిషను దాఖలు చేసియున్నారు.

సదరు పై దావా గ్రంధములోను మరియు I.A. నెంబరులోను శ్రీ కోర్టు వారు 6వ ప్రతివాది అయిన మీకు పలుమార్లు సమన్లు మరియు నోటీసులు పంపించినప్పటికి మీరు వాటిని తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించినందున మీకు యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై దావా గ్రంధములోను మరియు పై I.A. నెంబరులోను మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల **ది. 14-03-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ వాదనను తెలియపరచుకోవలెను. లేనియెడల పై కోర్టు వారు మీకు పరోక్షముగా నిర్ధారించబడునని మీకు తెలియపరచడమైనది.

వి.ఎస్.ఎస్.చౌదరి, అడ్వకేట్ & నోటరీ
మండపేట మండపేట, తూ॥గో॥జిల్లా
తేది.27-02-2024 సెల్: 9849582160